# ఆరోగ్యానికి రూ.19,306 కోట్ల కేటాయింపు

**- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల కంటే 9.5% అదనం - పి.యమ్ అభిమ్ కింద రూ.838 కోట్లు - ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం పునరుద్ధరణ - రూ.51.15 కోట్ల కేటాయింపు - శాఖల వారీగా నిధుల కేటాయింపుల్లో ఆరోగ్యానికి 4వ స్థానం**



**అమరావతి, (రాజధాని వార్తలు):** 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 19,306.04 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) సవరించిన అంచనాల కంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి వైద్య, ఆరోగ్య శాఖకు 9.5 శాతం అదనంగా నిధులు (రూ.1,669 కోట్లు) కేటాయించారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారంనాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేటాయింపు మొత్తం బడ్జెట్లో 5.81% అని, శాఖల వారీగా కేటాయింపుల్లో విద్య, బిసి సంక్షేమం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తరువాత ఆరోగ్య శాఖకు 4వ స్థానం లభించినట్లు ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల మేరకు ఆరోగ్య రంగ బడ్జెట్ రూ.17,637.24 కోట్లు అని తెలిపారు.

**విభాగాల (హెచ్ ఓడీలు) వారీగా కేటాయింపులు**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి వైద్య ఆరోగ్య శాఖలో ప్రధాన విభాగాలకు జరిగిన కేటాయింపుల వివరాలు: వైద్య విద్య- రూ. 9380.73 కోట్లు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ -రూ. 5,352.62 కోట్లు, ప్రజారోగ్య శాఖ (డీపీహెచ్)- రూ.2,582.66 కోట్లు, డైరెక్టరేట్ అఫ్ సెకండరీ హెల్త్ (డీయస్‌హెచ్) -రూ. 1549.11 కోట్లు, ఆయుష్ విభాగం- రూ. 385.25 కోట్లు.

**పథకాల వారీగా కేటాయింపులు..**

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు- రూ. 4,000 కోట్లు, ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల అభివృద్ధి- రూ.2,819.31 కోట్లు, మందుల కొనుగోలు- రూ. 600 కోట్లు, 108 సేవలు- రూ.222.24 కోట్లు, 104 సేవలు-రూ.128.89 కోట్లు, ఉద్యోగ ఆరోగ్య భద్రత (ఈహెచ్ఎస్)- రూ. 180 కోట్లు, గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డయాగ్నస్టిక్ సేవల కల్పన రూ.127.83 కోట్లు, గిరిజన ప్రాంతాల్లో మల్టీ సెపాల్టీ అనుపత్రుల అభివృద్ధి- రూ.110 కోట్లు, ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం పునరుద్ధరణ-రూ.51.15 కోట్లు (గత వైకాపా ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపేసిన డాక్టర్ ఎన్టీఆర్ బేబీ కిట్ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని నిర్ణయించింది).

**పి.యమ్ అభిమ్ కింద 98.87% పెరిగిన నిధులు**

ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఈ బడ్జెట్‌లో రూ.838 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్‌లో రూ.421.38 కోట్లు కేటాయించారు. దీనికంటే 98.87% (రూ.416.62 కోట్లు) అదనంగా కేటాయించడం గమనార్హం. ఈ నిధులతో క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్స్, విలేజ్ హెల్త్ క్లినిక్స్, పబ్లిక్ హెల్త్ లాబ్స్ భవన నిర్మాణాలు, ఇతర అభివృద్ధి చర్యలు చేపడతారు.

**రాష్ట్ర బడ్జెటును స్వాగతించిన మంత్రి సత్యకుమార్ యాదవ్..**

స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం పయనిస్తున్న తరుణంలో ఆ లక్ష్యానికి ఊతమిస్తూ 2026-27 బడ్జెట్లో సాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, దీన్ని స్వాగతిస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. పేదలు, రైతులు, వెనుకబడిన తరగతులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు, బడ్జెట్ దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ 23,000 కోట్లకు పైగా కేటాయించడంవల్ల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని మంత్రి తెలిపారు. మూలధన వ్యయానికి రూ.51,000 కోట్లకు పైగా నిధులు సమకూర్చడంతో గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో నిలిచిన పలు అభివృద్ధి పథకాలు ఊపందుకుంటాయని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి స్పష్టమైన ప్రతిపాదనలు చేయడం హర్షనీయమని ఈ దిశగా నాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చడానికి ప్రస్తావించిన ప్రతిపాదనలను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు.

# సీనియర్ జర్నలిస్టులకు సముచిత గౌరవం

## - సత్కరించిన పాత్రికేయ మిత్రులు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, కలిమి శ్రీలను స్థానికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఎన్.టి.ఆర్.జిల్లా మీడియా ఆక్రిడిషన్ కమిటీ సభ్యులుగా నియమితులైన యేమినేని వెంకటరమణ, కలిమిశ్రీలు సీనియర్ జర్నలిస్ట్‌లే కాక జర్నలిస్టుల సమస్యలపై, పత్రికల నిర్వహణపై పూర్తిగా అవగాహన వ్యక్తులని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు. వీరు ఇరువురు ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న సాంస్కృతిక, సామాజిక, చైతన్య కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహిస్తున్నారని శ్రీరామ్ పేర్కొన్నారు. వీరిని మీడియా అక్రిడిషన్ సభ్యులుగా ఎంపిక చేసిన జర్నలిస్ట్ సంఘాలకు, ప్రభుత్వానికి పాత్రికేయ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువగా వర్కింగ్ జర్నలిస్ట్లకు అక్రిడిటేషన్ మంజూరులో క్రియాశీలకంగా పని చేసిన అధికారులకు, ఇతర సంఘ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలు తక్షణమే పునరుద్ధరించబలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ, సమాజహితం కోరే యేమినేని, కలిమిశ్రీలు సమాచార అధికారులు, ఇతర కమిటీ సభ్యుల తోడ్పాటుతో మిగిలిన అందరు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు పూర్తి చేయటంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ఎంపానల్డ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లూరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ. ఎం.పీ.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కారాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర్ అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్, నగర నాయకులు రాజా, ప్రశాంత్, సురేష్ ఎన్.ఎస్.ఆర్. తదితరులు పాల్గొన్నారు.


# మై టిడిపి యాప్‌పై అవగాహన



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మై టిడిపి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికి తెలియజేసే విధంగా మై టిడిపి యాప్‌ను డౌన్లోడ్ చేసి, ఉపయోగించాలని తెలియజేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు, కో క్లస్టర్ ఇంచార్జు, కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకే సింహభాగం

**- బడ్జెట్ కేటాయింపులపై మంత్రి సవిత - సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**




**అమరావతి, (రాజధాని వార్తలు):** బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. నూతన బడ్జెట్‌లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ. 1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. 2026-27 బడ్జెట్ లో రూ.51,021 లక్షల కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలమైనదన్నారు. ముఖ్యంగా బీసీల ఉన్నతికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ 47,456 కోట్లు, 2026-27 బడ్జెట్లో 51,021 కోట్లు కేటాయించారన్నారు. అందులో ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ.10,669 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2025-26లో రూ.10,614 కోట్లు, 2024-25లో రూ.10,273.80 కోట్లు కేటాయించామన్నారు. నూతన బడ్జెట్‌లోనూ ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు, చేనేతలకు, సెల్లూన్లకు ఉచిత విద్యుత్ కోసం రూ.150 కోట్లు, రూ.50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇలా ఏటా బీసీ సంక్షేమానికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయింపులు పెంచుతూ వస్తోందన్నారు. చరిత్రలో ఎరుగని విధంగా, సింహభాగం నిధులు బీసీల సంక్షేమానికి కేటాయించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్‌గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు కేటాయిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్‌ను రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి కూడా ప్రాధాన్యమిస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు, బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావులకు మంత్రి సవితకు ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా ఎస్టీ విద్యార్థులకు శిక్షణ

**- ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.9 వేలకోట్లు కేటాయింపు**

**- సేవాలాల్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి - సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**





**అమరావతి, (రాజధాని వార్తలు):** నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా గురుకులాల్లో ఎస్టీ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుల్లో ముందుంటున్నారని, ఉన్నత కొలువులు సాధించాలనే పట్టుదల వారిలో పెరిగిందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రూ.50 లక్షలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు.

**సేవాలాల్ సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శమే**

'ఉమ్మడి అనంతపురం జిల్లా, గుత్తి మండలం, రామ్‌జీ నాయక్ తండాలో భీమా నాయక్, ధర్మణి మాత దంపతులకు సంత్ శ్రీ సేవాలాల్ జన్మించారు. సేవాలాల్ దూరమై శతాబ్దాలు గడుస్తున్నా బంజారాల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచారు. బంజారాలలో సేవాలాల్ చైతన్యాన్ని తీసుకొచ్చారు. ఆయన సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శంగా ఉంటాయి. దేశమంతా తిరిగి బంజారాలాను ఒక తాటిపైకి తీసుకొచ్చారు. సేవాలాల్ సేవలను నెమరువేసుకునే బాధ్యత మనందరిపై ఉంది. ఆయన మన రాష్ట్రంలో జన్మించడం మన అదృష్టం. చిన్నతనం నుంచే సేవాలాల్ సామాజిక సేవతో మెలిగారు. ఎవరైనా ఆకలితో ఉంటే ఆయన వద్దనున్న ఆహారాన్ని పక్కవారికి ఇచ్చి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి. జంతుబలిని వ్యతిరేకించారు. జంతువులను బలివ్వాలనుంటే ముందు నన్ను బలి ఇవ్వండని చెప్పారు. కానీ ఈ రోజుల్లో ఫోటోలకు జంతువులను బలిఇచ్చి హింసను సమర్థించుకునంటున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**గిరిజన బిడ్డల్లో పట్టుదల పెరిగింది**

'మహిళా సమానత్వం గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నాం. ఆనాడే స్త్రీ సమానత్వ ఆవశ్యకతను సేవాలాల్ చెప్పారు. తన జీవితాన్ని అరణ్యవాసులు, సంచార జాతులకోసం కేటయించారు. సంచార జీవనం కాకుండా తండాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించారు. సాయం చేయడం, ప్రకృతిని ప్రేమించడంతో పాటు ధర్మాన్ని పాటించాలని హిత బోధ చేశారు. ఆయన అందరికీ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తారు. అదే విధంగా పేదల కోసం పని చేసిన వ్యక్తి ఎన్టీఆర్. గిరిజన పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి ఉన్నత విద్యను అందించాలని గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత తండాలను అభివృద్ధి చేయాలని ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాం. గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చేసేందుకు వారి ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నాం. అరకు కాఫీ ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గిరిజన ప్రాంతాల్లో వనరులకు కొదవలేదు..వాటిని సద్వినియోగం చేసుకోవాలి. ఆదివాసీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసుతలు కల్పిస్తున్నాం. ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.9,190 కోట్లు ఎస్టీల కోసం కేటాయించాం. సంత్ శ్రీ సేవాలాల్ లాంటి మహనీయుణ్ని నిత్యం తలచుకుని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరం పని చేయాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు మిరియాల శిరీషా దేవి, తోయక జగదీశ్వరి, చిర్రి బాలరాజు, గిరిజన నేతలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో 'సేవా తీర్థ్' ప్రారంభం.. ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన సేవా తీర్థ్ (ప్రధానమంత్రి కార్యాలయం), సెంట్రల్ సెక్రటేరియెట్ (కర్తవ్య భవన్) భవనాలను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి తన అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తన సందేశంలో 'సేవా తీర్థ్' ప్రాముఖ్యతను కొనియాడారు. సేవాతీర్థ్.. భారతదేశ పరిపాలనా పాలనా నిర్మాణంలో ఒక మైలురాయి. వలస రాజ్యాల గతం నుండి నిర్ణయాత్మకమైన అడుగు దూరంలో ఉంది. 2047 వికసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా, ఆధునిక, సమర్థవంతమైన పాలనా వ్యవస్థను నిర్మించడానికి ఉపకరిస్తుంది. ఇది ప్రధాని అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ పథకాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం.. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అవసరం అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# "సోమిరెడ్డి చేతివాటం..రైతుల పాలిట శాపం – కాకాణి"

## - కలెక్టర్ ఇరిగేషన్ పనులు మంజూరు చేసేది సోమిరెడ్డి దోచుకోవడానికా.. రైతులకు నీరు అందించడానికా - కాకాణి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, చెన్నారెడ్డి పాలెం, నావూరు, నావూరు పల్లి, బత్తలపల్లి, భోగసముద్రం గ్రామాలలో పర్యటించి రైతులు, గ్రామస్తులతో కలిసి సాగునీటి కాలువను, ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి వర్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. సోమశిల 7 = కాలువ మొత్తం కర్ర తుమ్మ మొక్కలు, జమ్మూ, గడ్డి పట్టి ఉండడం, పూడిక తీయకపోవడం, నీరు పారే అవకాశం లేక పోవడం..నీరు పారుదల సరిగా లేక పంటలు ఎండి పోతున్నాయని, కాకాణి ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతులు, గ్రామస్తులు. తమకు కొత్త పెన్షన్‌లు రావడం లేదని కాకాణి ఎదుట మొర పెట్టుకున్న మహిళలు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు పెన్షన్‌లు మంజూరు చేసే వారని గుర్తు చేసుకొని బాధ పడ్డ మహిళలు. రైతులు, గ్రామస్తుల సమక్షంలో ఇరిగేషన్ డిఈతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న కాకాణి. డిఈ 7 = నీటి పారుదల కాలువను మీరు ఒక్కసారైనా సందర్శించారా?.. కాలువలో కనీసం గడ్డి కూడా ఎందుకుశుభ్రం చెయ్యలేదు.. నీరు పారుదల లేక వరి పొలాలు ఎండిపోతున్నాయి చూశారా?.. మోంతా తుఫాన్‌కి సంబంధించి 17 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నారు. ద్విత్వా తుఫాన్‌కి మరో 20 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నారు. మొత్తం మీద 100 కోట్ల పైచిలుకు పనులు మంజూరు చేయించుకున్నారు అయినా రైతులను గాలికి వదిలేశారు. ఎప్పుడు కాలువ పనులు చేస్తారు? పంటలు ఎండిపోయిన తర్వాత కాలువ పనులు చేసి ఏం లాభం, మీరు ఒక్కసారి వచ్చి ఇక్కడ పరిస్థితి సమీక్షించి తక్షణమే పనులు మొదలు పెట్టాలని సూచించిన కాకాణి. జిల్లా కలెక్టర్ ఇబ్బడి మొబ్బడిగా ఇరిగేషన్ పనులు మంజూరు చేయడం మాని, క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి మంజూరు చేస్తే మంచిదని తెలియజేస్తున్నాం. జిల్లాలో రైతులకు సంబంధించి పంటలు ఎండిపోయే దురదృష్ట పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు కాకాణి. రైతుల సమస్యలు కూటమి నాయకులకు, జిల్లా అధికారులకు పట్టడం లేదు. కూటమి పాలనలో రైతులను అడ్డం పెట్టుకొని దోచుకోవడం తప్ప రైతుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులు, ప్రజలు పాడి పంటలతో సస్యశ్యామలంగా వెలుగొందారు. సోమిరెడ్డి పనులు చేయకుండానే ఇరిగేషన్‌లో దొంగ బిల్లుల పేరిట దోపిడీకి పాల్పడడంతో కాలువల ద్వారా నీరు రాక రైతుల పంటలు ఎండిపోయి, తీవ్రంగా నష్టపోతున్నారు. చెన్నారెడ్డి పాలెం, నావూరు, నావూరు పల్లి, బత్తలపల్లి, భోగసముద్రం గ్రామాల రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోవడాన్ని చూస్తే నాకే కన్నీరు వస్తుంది. విరువూరు, మహమ్మదాపురం, తాటిపర్తి, గ్రామాలకు కూడా వచ్చే ఏటి కాలువకూ పూడిక తీయక, నీళ్లు సరిగా రాక రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను శాసనసభ్యుడిగా, మంత్రిగా ఎప్పుడైనా నీటి ఎద్దడి ఉన్నప్పటికీ, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటి పారుదల కాలువలు చేయించి సాఫీగా నీరు అందించాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పుష్కలంగా ఎరువులు, విత్తనాలు అందించి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాం. సోమిరెడ్డి ఈ ప్రాంతానికి శాసన సభ్యుడు అయినప్పటి నుండి ఇరిగేషన్ పనులలో.. పనులు చేయకుండానే దొంగ బిల్లులు" భోం "చేయడం తప్ప, ఎక్కడా పనులు చేసిన సందర్భాలు లేవు. రైతుల పంటలు ఎండిపోయిన తర్వాత, కాలువ పనులు చేసి ఏమి ఉపయోగం, సోమిరెడ్డి దొంగ బిల్లులు చేసుకోవడానికి తప్ప. రైతులకు సాగునీరు ప్రవాహం ఆగిపోయింది, సోమిరెడ్డికి సొమ్ముల ప్రవాహం మొదలైంది. దొంగే దొంగ అన్నట్లుగా మీరు దోచుకు తింటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సరిగా పనులు చేయలేదని మాట్లాడడం విడ్డూరం. సోమిరెడ్డికి ఛాలెంజ్ విసురుతున్నా గత ప్రభుత్వంలో మేము ఎంత అభివృద్ధి చేశాము, కూటమి పాలనలో మీరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజల సమక్షంలో చర్చకు సిద్ధమా?. సోమిరెడ్డి ఇరిగేషన్ శాఖలో వివిధ పద్దులు కింద పనులు మంజూరు చేయించుకొని, ఆ పనులు చేయకుండానే బిల్లులు మింగేస్తున్నాడు. జిల్లా కలెక్టర్ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలల్లో పర్యటించి రైతులు, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి. రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నేను వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు రైతుకు యూరియా గ్రామ సచివాలయాలలో ఎంత కావాలంటే అంత మేర సమృద్ధిగా అందించాం. 80% సబ్సిడీతో ఇతర రాష్ట్రాల నుండి విత్తనాలు తెచ్చి రైతులకు అందజేశాం, జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇన్పుట్ సబ్సిడీ సీజన్ ముగిసే లోపల అందజేశాం. కూటమి పాలనలో పంట నష్టపోయిన రైతుకు నష్టపరిహారం అందించడంలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంలో అన్ని విధాలుగా విఫలం చెందింది. పెట్టుబడి పెట్టి, అప్పుల పాలై, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ఆచరణలో చూపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే జిల్లా కలెక్టర్ పట్టించుకోడు, వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న లేనట్టుగా వ్యవహరిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అమరావతిని అభివృద్ధి చేస్తా.. ఫ్యాక్టరీలు తీసుకొస్తా అంటాడే తప్ప ఏ రోజు అన్నం పెట్టే రైతు గురించి పట్టించుకున్న పరిస్థితులు లేవు. సోమశిలకు నీళ్లు వస్తున్నాయి అంటే మహానేత రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి పుణ్యమే. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా వచ్చే నీరు 11000 క్యూసెక్కుల నుండి 44 వేల క్యూసెక్కుల సామర్థ్యాన్ని పెంచిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నుండి 800 అడుగుల దిగువ నుండే రోజుకి 8 టీఎంసీలు తెలంగాణ ప్రాంతం వారు తీసుకెళ్తుంటే మనం 3 టీఎంసీలు తెచ్చుకుంటే చివరి ఆయకట్టుకు నెల్లూరు జిల్లాలో పంటలు ఎండిపోయే పరిస్థితి నుండి లక్షల ఎకరాల పంటలు పండించే అవకాశం ఉంటుంది. చంద్రబాబు రేవంత్ రెడ్డికి అమ్ముడుపోయి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను తాకట్టు పెట్టాడు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నెల్లూరు జిల్లా ప్రజలకు వరప్రదాయని లాంటిది. జిల్లాలో కాలువల పరిస్థితి, రైతుల పరిస్థితి దుర్భరంగా ఉంది. కూటమి నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుపోకుండా, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందే, లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి మా పోరాటాలు కొనసాగిస్తాం. సోమిరెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతుల పేరిట దొంగ బిల్లులు పెట్టుకోవడం మాని పనులు చేయాలి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇప్పుడు జరుగుతున్న పనులన్నిటిపై విచారణ జరిపి సోమిరెడ్డితో పాటు సహకరిస్తున్న అధికారులు అందరిపై చర్యలు తీసుకుంటాం.

# నెల్లూరు 47వ డివిజన్‌లో ముగింపు దశకు చేరిన పేదల ఇళ్ల కల

### - మంత్రి నారాయణ ఆదేశాలతో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు : కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ

### - కూటమి ప్రభుత్వం అదనపు సాయం.. కొండ్లపూడి లేఅవుట్‌లో పరుగులు పెడుతున్న పనులు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కొండ్లపూడి లేఅవుట్‌లో గృహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మంజూరైన 235 ఇళ్లలో ఇప్పటికే 215 ఇళ్లు స్లాబ్ పూర్తి చేసుకుని గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ వెల్లడించారు. రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించిన ఆయన, గతంలో కేవలం 100 ఇళ్లు మాత్రమే ఉంటే, ప్రస్తుతం 2,500 ఇళ్ల వరకు నిర్మాణాలు జరుగుతుండటం శుభపరిణామమని పేర్కొన్నారు. లబ్ధిదారులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ. 50,000, ఎస్సీ/ఎస్టీలకు రూ. 70,000 ఆర్థిక సాయం అందిస్తోందని, పాత ఫోన్ నంబర్లు పని చేయని లబ్ధిదారులు వెంటనే లేఅవుట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయాన్ని లేదా సచివాలయ సిబ్బందిని సంప్రదించి తమ ప్లాట్ల వివరాలను సరిచూసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విబిఎస్ ట్రెజరీ దండపాణి సురేష్, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, కోటపాటి రాజా, సెక్రటరీ జు.గిరిధర్, బీఎల్‌సీ ఆర్కాట్ శీను, రామిశెట్టి గిరిబాబు, ఎల్. శ్రీకాంత్ రెడ్డి,టీ.చంద్ర, మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమ్మెనహి బేగం, జాకీర, కె. రమేష్, హౌసింగ్ సిబ్బంది మరియు ఎమినిటీ సెక్రటరీ ప్రశాంత్, రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొండ్లపూడి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాల పరిశీలన

### - పనుల పురోగతిని పర్యవేక్షించిన 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ, డివిజన్ నాయకులు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గౌరవనీయులు, రాష్ట్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌కు సంబంధించిన కొండ్లపూడి లేఅవుట్‌లో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మరియు వార్డు నాయకులు స్వయంగా వెళ్లి పరిశీలించారు. అక్కడి వాతావరణాన్ని, పనుల జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఏఈ భాస్కర్‌రావుని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఇక్కడ కేవలం 100 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే జరగ్గా, ప్రస్తుతం శరవేగంగా 2,500 ఇళ్ల వరకు నిర్మాణాలు జరుగుతున్నాయని కార్పొరేటర్ తెలిపారు. 47వ డివిజన్‌కు సంబంధించి మొత్తం 235 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో ఇప్పటికే 215 ఇళ్లు స్లాబ్ పూర్తి చేసుకుని గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా అతి త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణానికి గతంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1,80,000 అందించినప్పటికీ, ఇళ్లు పూర్తికాని పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజల సంక్షేమం కోసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ. 50,000, ఎస్సీ, ఎస్టీలకు రూ. 70,000 చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేసి లబ్ధిదారులకు అండగా నిలిచింది. "లబ్ధిదారులు గతంలో అధికారులకు ఇచ్చిన ఫోన్ నంబర్లు చాలా వరకు పని చేయకపోవడం వల్ల, అధికారులకు లబ్ధిదారులను గుర్తించడం కష్టంగా మారింది. కావున లబ్ధిదారులు స్వయంగా కొండ్లపూడి లేఅవుట్ కానీ, లేదా మీ సచివాలయ ఎమినిటీస్ సిబ్బందిని సంప్రదించి మీ ప్లాటు మరియు ఇంటి నిర్మాణ పురోగతిని పరిశీలించుకోవాలని కోరుతున్నాము. ప్రజల సౌకర్యార్థం అక్కడే ప్రత్యేకంగా ఒక ఆఫీసును కూడా ఏర్పాటు చేయడం జరిగింది." ఈ కార్యక్రమంలో విబిఎస్ ట్రెజరీ దండపాణి సురేష్, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్,కోటపాటి రాజా, సెక్రటరీ సిహెచ్.గిరిధర్, బీఎల్‌సీ ఆర్కాట్ శీను, రామిశెట్టి గిరిబాబు,ఎల్. శ్రీకాంత్ రెడ్డి, టీ.చంద్ర, మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమ్మెనహి బేగం, జాకీర, కె.రమేష్, హౌసింగ్ సిబ్బంది మరియు ఎమినిటీ సెక్రటరీ ప్రశాంత్, రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి కార్యాలయానికి స్థలం కేటాయించాలి




**గూడూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాలకి స్థలాలు కేటాయించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను కలసి బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి రాసిన భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కోరారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు కార్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు 50 సెంట్లు భూమి చొప్పున స్థలాలు కేటాయించాలని జీవో ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు సంబంధించి పార్టీ కార్యాలయాలకు నిర్వహణ కొరకు స్థలాల కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరామన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50% అవకాశం కల్పించన్నట్లు భాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎల్వి సుబ్బయ్య, వెంకటేశ్వర్ల రాజు, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు మీజూరు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# శివోహం కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్




**గూడూరు, (రాజధాని వార్తలు):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా న్యూస్ ఛానెల్ ఆధ్వర్యంలో కాజా టోల్ గెట్ సమీపంలోని ప్రాంగణం నందు జరుగుతున్న శివోహం కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీలతో కలసి మొక్కులు తీర్చుకున్నారు.

# సంపాదకీయం

## సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!

అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించకపోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా ?భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పందాన్ని విజయవంతంగా అమలుపరచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడి భాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది? ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?! అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘ కాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులే కానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా? రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది.

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 22 వినతులు : జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకర రావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్‌లో సిపిలు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎం సీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్టదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 22 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్‌కు 01, మధురవాడ జోన్‌కు 03, ఈస్ట్ జోన్‌కు 07, సౌత్ జోన్‌కు 02, నార్త్ జోన్‌కు 02, వెస్ట్ జోన్‌కు 01, పెందుర్తి జోన్‌కు 02, గాజువాక జోన్‌కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## పార్టీ ఇచ్చిన బాధ్యతలు క్రమశిక్షణతో నిర్వహించాలి : చోడే వెంకట పట్టాభిరామ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం పార్ల మెంట్ కమిటీ కార్యవర్గం సభ్యులలో రోజుకు రెండు నియోజక వర్గంలకు సంబంధించి పార్లమెంట్ కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించాలని నిర్ణయంలో భాగంగా రెండవ రోజు విశాఖ పశ్చిమ నియోజకవర్గం మరియు గాజువాక నియోజకవర్గం నకు చెందిన సభ్యులతో పార్లమెంట్ అధ్యక్షులు చోడే. వెంకట పట్టాభిరామ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కమిటీ సభ్యులకు విధులు బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలు క్రమశిక్షణతో నిర్వహించాలని రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు విశాఖ ఉపాధ్యక్షులు పొలిమేర సీతారాం, కోశాధికారి గుణిశెట్టి, నాగేశ్వరరావు, అధికార ప్రతినిధులు నందవరపు సోములు, పిడుగు మంగ లక్ష్మి, కార్యనిర్వా కార్యదర్శులు దాసరి శివ శంకర్ రావు, గోకియాడ ముత్యాలు, కార్యదర్శులు గొట్టిపాటి వెంకట సురేష్ కుమార్, బిశెట్టి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలోనూ పరమాత్మను చూడండి

### - పరులకు ఎంతో కొంత సేవ చేయండి - సేవాభావం కలిగిన వారికి నిరంతరం పరమశివుడు ఆశీస్సులు : నగర్ పోలీస్ కమిషనర్ బాగ్చీ







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ పరమాత్మను చూడగలిగితే అటువంటి వ్యక్తులు ధన్యజీవులని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు. శుక్రవారం ఇక్కడ డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దేహంలోనూ ఆ పరమాత్ముడు కొలువై ఉంటారన్నారు. చేసే పనులు బట్టి స్వర్గ ప్రాప్తి నరక ప్రాప్తి లభిస్తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అందుకు తగ్గట్లుగానే మంచి పనులతో ముందుకు సాగాలన్నారు. ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయగలిగితే అటువంటి వారికి ఆ పరమ శివుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ లేని విధంగా శివాలయాలు ఉన్నాయని అది మనమంతా అదృష్టంగా భావించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా శివరాత్రి పర్వదినాన్ని ఎంత గొప్పగా జరుపుకుంటారని అటువంటి మహో న్నతమైన పరమేశ్వరుడు ఆశీస్సులు సర్వ మానవాళిపై ఉండాలని సిపి ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు మాట్లాడుతూ హిందూ సమాజంలో అందరూ సమానమే అన్నారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందమయంగా జరుపుకోవా లని ఆ పరమ శివుడు ఆశీస్సులు అందరి పైన ఉండాలని పేర్కొన్నారు. పదిమందికి సేవ చేయడంతో పాటు పరమాత్ముడు మెచ్చేమంచి పనులు కూడా చేసినప్పుడు మన జన్మ సార్ధకత అవుతుంది అన్నారు. జనసేన పార్టీ నాయకులు. 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఆ పరమ శివుడు ఆశీస్సులతోనే తాను నిత్యం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నట్లు చెప్పారు. త్వరలోనే దక్షిణ నియోజకవర్గం పరిధిలో నిరుపేదలకు సామూహిక వివాహాలు జరిపించనున్నట్లు చెప్పారు. మంగళ సూత్రాలు నుంచి అన్ని ఖర్చులు తానే భరిస్తానన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ లోకమంతా జరుపుకునే పండుగ మహాశివరాత్రి అని అటువంటి పర్వదినంలో జర్నలిస్టులను కూడా భాగస్వాములను చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. తన పరిధి మేరకు పది మందికి సేవ చేయాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం ప్రతినిధి బి కే రామేశ్వరీ మాట్లాడుతూ ప్రపంచమంతా ఆత్మ శక్తితోనే నడుస్తుంది అన్నారు. శివరాత్రి రోజు రాత్రి 12 గంటలకు లింగోద్భవం జరుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసంలో పరమశివుడు భూమి మీద అవతరిస్తారు అన్నారు. ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పరమత సహనం కలిగి ఉండి మానవతా దృక్పథంతో దయ.. ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా టీవీ టూరిజం డైరెక్టర్ మణిభూషణ్ ఆదిత్య రూపకల్పన చేసిన పరమశివుడి ప్రత్యేకతతో కూడిన పాటను నగర పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ పాటను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రూపొందించారు. ఈ సందర్భంగా అతిథులందరికీ ప్రసాదాలు అందజేసి జ్ఞాపికలు బహుకరించారు. ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు సోమేశ్వరి, లలిత, రూప, ఎవరిది టూ టౌన్ సీఐ ఎర్రమనాయుడు, ఎస్ఐ సంధ్య బ్రహ్మకుమారీలు తదితరులంతా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ కె వై సి వేగవంతం చేయండి : డా.ఎన్.విజయ్ కుమార్



**కాజులూరు, (రాజధాని వార్తలు):** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో వరి పొలాలను వ్యవసాయ సంయుక్త సహాయకులు డా.ఎన్.విజయ్ కుమార్ సందర్శించారు. ఈ పంట నమోదు ప్రక్రియ ఆయన పరిశీలించి ఈ పంట రైతు ఈకేవైసి వేగవంతం చేయలని సూచించారు. ప్రభుత్వం రైతుల కొరకు విడుదల చేసిన 2.0 మొబైల్ అప్లికేషన్ క్రిశీధి లింక్ ద్వారా అందరూ రైతులు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. https://play.google.com/store/apps/detailsidRcom.vassar.apaims2 ఈ అప్లికేషన్ ద్వారా ఎవరి పంటలను వారి నమోదు, వ్యవసాయ శాఖ ద్వారా అందించే అన్ని రకాల సమాచారాన్ని ముందుగా తెలుసుకోవచ్చునన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు చేయిం చుకోవడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలకు అర్హులవుతారని ఇందు కొరకు అందుబాటులోని రైతు సేవా కేంద్రం సిబ్బంది వారిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరప సబ్ డివిజన్ ఏ.డి.ఏ కే బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా జరిగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - కుల, మత, వర్గ విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు




**అమలాపురం, (రాజధాని వార్తలు):** సైబర్ నేరాలు ఎక్కువగా సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయని సోషల్ మీడియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రూపులలో అడ్మిన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిఎస్పీ టి ఆర్ కే ప్రసాద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం జరిగిన సమావేశంలో డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు సమాజంపై ఎంతటి ప్రభావం చూపుతాయో వివరించారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు, ఇతర సోషల్ మీడియా వినియోగదారులు పాటించవలసిన నిబంధనలు, చట్టపర మైన పరిణామాల గురించి దిశానిర్దేశం చేశారు. వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు, మత విద్వేషాలు పెంపొందించే సందేశాలు వచ్చినప్పుడు గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అభ్యంతరకర పోస్టలను వెంటనే అడ్డుకోవాలని సూచించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో నకిలీ వార్తలను (ఫేక్ న్యూస్) షేర్ చేయడం కారణంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు, మహిళల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు, తప్పుడు ప్రచారాలు చేస్తే ఐటీ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. సమాజంలో అశాంతిని రేకెత్తించే ప్రయత్నం ఎవరు చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని కోరారు. సోషల్ మీడియాను కేవలం సమాచార మార్పిడికి, సామాజిక ప్రయోజనాలకే ఉపయోగించాలని దాన్ని వేధింపులకు లేదా తప్పుడు ప్రచారాలకు వేదికగా మార్చుకోవద్దని హితవు పలికారు.

## సిబ్బందికి ప్రకృతి విపత్తులపై అవగాహన

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట యార్లగడ్డ వెంకట సుబ్బారావు రైతు భవన్ (రైతు కళ్యాణ మండపం)లో నేషనల్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు ఆధ్వర్యంలో జాతీయ విపత్తులను ఎదుర్కొనే క్రమములో భూకంపాలు, వరదలు, ఉరుములు, అగ్ని ప్రమాదములు వంటి ఎమర్జన్సీ సమయములలో తీసుకొనవలసిన జాగ్రత్తలు, వాడే పరికర ములు వినియోగంపై ప్రయోగాత్మక ప్రదర్శన ఇచ్చారు. ముఖ్య అతిధులుగా తహశీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి, ఎంపిడివో కె హిమ మహేశ్వరి పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులకు, అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లకు బృందాలు సమగ్ర అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ కమాండెంట్ వి వి యన్ ప్రసన్న కుమార్, సుశాంత్ కుమార్ బెహరా, వారి బృంద సభ్యులు ప్రదర్శన ఇచ్చారు. సుమారు 200 మంది సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.


# మెగాస్టార్ మూవీ..అనస్వరకు లక్కీ ఛాన్స్!




వరుస ఫ్లాపులతో సతమతమైన మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. ఆయన కథానాయకుడిగా హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా మన శంకరవరప్రసాద్ గారు. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జనవరి 12న సంక్రాంతి బరిలో నిలిచిన ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుని ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా ఫ్యాన్స్‌ని సమ్మోహన పరిచింది. సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు పోటీపడినా వాటన్నింటినీ వెనక్కి నెట్టి సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని ఔరా అనిపించింది. ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.300 కోట్లు రాబట్టి ఈ స్థాయిలో ఈ ఏడాది ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి రీజనల్ మూవీగా నిలిచింది. అంతే కాకుండా మెగా స్టార్‌లో సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత మెగాస్టార్ నటించిన విశ్వంభర రిలీజ్‌కు రెడీ అవుతోంది. త్వరలోనే దీని రిలీజ్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిరు మరో క్రేజీ మాస్ మసాలా యాక్షన్ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్‌తో జన నాయగన్, యష్‌తో టాక్సిక్ మూవీలని నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె.నారాయణ నిర్మించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. జన నాయగన్ చుట్టూ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ఇటీవల సెన్సార్ వివాదం ఫైనల్‌కు చేరడంతో నిర్మాత చిరు సినిమాపై దృష్టి పెట్టినట్టుగా తెలిసింది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు.

ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్పటికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్‌ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్‌గా రేఖా చిత్రం, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్లుగా ఇన్ సైడ్ టాక్. కథలో కూతురు పాత్రకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ఆ క్యారెక్టర్‌లో బాగా పాపులర్ అయిన నటి అయితే బాగుంటుందని భావించిన మేకర్స్, డైరెక్టర్ బాబి చాలా జాగ్రత్తలు తీసుకుని భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ కావడంతో అనస్వర నటన సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తుంది భావించి ఫైనల్‌గా ఆ పాత్ర కోసం అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్టుగా సినీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే టీమ్ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.


# కుర్రహీరో హిట్టుతో ప్రభాస్ ఫుల్ హ్యాపీ!





టాలీవుడ్‌లో టాలెంట్ ఉండి కూడా సరైన బ్రేక్ కోసం ఏళ్ల తరబడి వెయిట్ చేసే హీరోలు చాలా మంది ఉంటారు. సంతోష్ శోభన్ కూడా ఆ లిస్టులో ఉన్నాడు. నటుడిగా ప్రతి సినిమాలో తన బెస్ట్ ఇస్తున్నా, బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ సక్సెస్ మాత్రం అతనికి అందని ద్రాక్షలా ఊరిస్తోంది. ఓటీటీలో వచ్చిన 'ఏక్ మినీ కథ' మెప్పించినా, థియేటర్లలో ఒక సాలిడ్ హిట్ పడితేనే కదా ఆ కిక్కు వేరేలా ఉంటుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా వచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' ఇప్పుడు ఆ లోటును తీర్చేలా కనిపిస్తోంది. ఈ సినిమా సక్సెస్ సంతోష్ కంటే ఎక్కువగా ఒక వ్యక్తికి చాలా స్పెషల్ అని చెప్పాలి. అతనే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. ఇండస్ట్రీలో ఎంత ఎదిగినా తన పాత రోజులను, తనకు లైఫ్ ఇచ్చిన వ్యక్తులను ప్రభాస్ ఎప్పుడూ మర్చిపోడు. అందుకే సంతోష్ శోభన్ కెరీర్ విషయంలో ప్రభాస్ ఎప్పుడూ ఒక అన్నయ్యలా వెన్నంటే ఉంటూ సపోర్ట్ చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే యువి క్రియేషన్స్ వంటి పెద్ద బ్యానర్లలో సంతోష్‌కు అవకాశాలు వచ్చేలా ప్రభాస్ బ్యాకప్ ఇస్తూ వచ్చాడు. ప్రభాస్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'వర్షం' సినిమా డైరెక్టర్ శోభన్ కొడుకే ఈ సంతోష్ శోభన్. ప్రభాస్‌కు ఫస్ట్ కమర్షియల్ హిట్ ఇచ్చిన ఆ దర్శకుడు అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబాన్ని ప్రభాస్ తన సొంత ఫ్యామిలీలా చూసుకుంటున్నాడు. తనకి లైఫ్ ఇచ్చిన డైరెక్టర్ కొడుకు కూడా ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలని ప్రభాస్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు. అందుకే సంతోష్ సినిమా వస్తుందంటే చాలు తన వంతుగా ప్రమోషన్ చేస్తూ అందరికీ రికమెండ్ చేస్తుంటాడు. ప్రభాస్ ఇచ్చిన ఆ భరోసాతోనే సంతోష్ ఇన్ని రోజులు వరుసగా ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. శోభన్ తమ్ముడు సంగీత్ శోభన్ ఇప్పటికే 'మ్యాడ్' సిరీస్‌తో ఫుల్ ఫామ్‌లోకి వచ్చి బిజీ అయిపోయాడు. కానీ పెద్దన్నగా సంతోష్ మాత్రం కమర్షియల్ సక్సెస్ కోసం కాస్త ఎక్కువ కాలమే వెయిట్ చేయాల్సి వచ్చింది. మధ్యలో కొన్ని సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా, కలెక్షన్ల దగ్గరికి వచ్చేసరికి ఎక్కడో చిన్న గ్యాప్ వచ్చేది. ఫైనల్‌గా ఇప్పుడు 'కపుల్ ఫ్రెండ్లీ' కంటెంట్ యూత్‌కు బాగా కనెక్ట్ అవ్వడంతో బాక్సాఫీస్ వద్ద మంచి సౌండ్ వినిపిస్తోంది. ఈ సినిమాలో లివిన్ రిలేషన్ షిప్, నేటితరం ప్రేమల్లో ఉండే కాంప్లికేషన్లను చాలా రియలిస్టిక్‌గా చూపించారు. కేవలం మసాలా కోసమే కాకుండా ఎమోషన్స్ కూడా పండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. 'ఎ' సర్టిఫికేట్ ఉన్నా కూడా కథలోని నిజాయితీ సినిమాను కాపాడుతోందని మేకర్స్ నమ్ముతున్నారు. సంతోష్ శోభన్ నటనలో పరిణతి, మానస వారణాసి గ్రేస్ సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్లుగా మారాయి. సంతోష్ శోభన్ కు కమర్షియల్ హిట్ పడితే ప్రభాస్ అందరికంటే ఎక్కువగా హ్యాపీగా ఫీలవుతాడనడంలో సందేహం లేదు. 'వర్షం' సినిమాతో మొదలైన ఆ అనుబంధం, ఇప్పుడు శోభన్ వారసుడి సక్సెస్‌తో ఒక పరిపూర్ణతను అందుకున్నట్టే. ఈ సినిమా ఇచ్చిన బూస్ట్‌తో సంతోష్ ఇకపై కూడా ఇంట్రెస్టింగ్ కథలతో తన మార్క్ క్రియేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభాస్ వెయిట్ చేస్తున్న ఆ సక్సెస్ మూమెంట్ ఇన్నాళ్లకు 'కపుల్ ఫ్రెండ్లీ' రూపంలో వచ్చినట్టు కనిపిస్తోంది.

# గ్లామర్ తో మతులు పోగొడుతున్న సుందరవల్లి!





సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎంతోమంది సెలబ్రిటీలు పాపులారిటీని సంపాదించుకోవడమే కాకుండా.. తమ సినిమాలను కూడా ప్రమోట్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ తమ పాత్రలను రివీల్ చేస్తూ తమ సినిమాలకు వస్తున్న రెస్పాన్స్‌కి.. ఆడియన్స్‌కి కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ తన పాత్ర పేరుతో అభిమానులకు కృతజ్ఞతలు చెప్పుకొచ్చింది. తన సినిమా టీజర్‌కి ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు మంత్రముగ్ధులైన ఆమె.. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా స్పెషల్ ఫోటోలతో పాటు స్పెషల్‌గా ధన్యవాదాలు కూడా తెలియజేయడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ యంగ్ బ్యూటీ నభా నటేష్. తాజాగా ఈమె నిఖిల్ సిద్ధార్థ 'స్వయంభు' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో సుందరవల్లి పాత్రలో నటిస్తున్నట్లు ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా మేకర్స్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. భరత్ కృష్ణమాచార్య దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో నభా నటేష్‌తో పాటు సంయుక్త మీనన్ కూడా నటిస్తోంది. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కి విశేష స్పందన లభిస్తున్న నేపథ్యంలో పైగా ఈరోజు వాలెంటైన్స్ డే సందర్భంగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ మీ సుందరవల్లి వాలెంటైన్స్ డే సందర్భంగా మీకు స్పెషల్ విషెస్ తెలియజేస్తోంది. స్వయంభు టీజర్‌కి అందించిన ఆదరణకు ధన్యవాదాలు అంటూ తెలియజేసింది. ఇకపోతే తాజాగా సుందరవల్లి గెటప్ లో తన అందంతో మరోసారి ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. గ్రీన్ అండ్ రెడ్ కలర్ లెహంగా ధరించి టాప్ స్లీవ్ లెస్ అందాలతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. గ్లామర్ విందు వడ్డిస్తూ యువతకు ఊపిరాడకుండా చేసింది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికైతే వాలెంటైన్స్ డే సందర్భంగా నభా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఇకపోతే ఈ సినిమా ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా వీఎఫ్ఎక్స్ కారణంగా ఈ సినిమాను వాయిదా వేశారు. ఇదే విషయంపై చిత్ర బృందం స్పందిస్తూ.. ఈ రోజుల్లో ఒక్క సీన్ పర్ఫెక్ట్‌గా లేకపోయినా ప్రేక్షకులు క్షమించడం లేదు. విఎఫ్ఎక్స్ లో జరిగే ఒక్క తప్పు స్నోబాల్ ఎఫెక్ట్ లా సినిమాని చుట్టేస్తోంది. ఇటీవల పోస్ట్ ప్రొడక్షన్ అనేది అటు నిర్మాత.. ఇటు నిర్మాణ సంస్థ చేతుల్లో ఉండడం లేదు .. అందరూ కూడా హిట్ సినిమానే కోరుకుంటున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి సీజీ షాట్స్ సరిగ్గా చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

ముఖ్యంగా సినిమాను ఎన్ని ఏళ్ళు తీశామన్నది ప్రేక్షకులు చూడరు ఎంత బాగా తీశామన్నదే చూస్తారు.. అందుకే సినిమాను ఆలస్యంగా విడుదల చేస్తాం అంటూ చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా సినిమాపై అంచనాలను పెంచుతూ వి ఎఫ్ ఎక్స్‌పై భారీగా కష్టపడుతున్నట్లు చెప్పుకొచ్చింది చిత్ర బృందం. మరి నబా నటేష్ సుందరవల్లి పాత్రలో ఏ విధంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# రూమర్‌లని నిజం చేస్తున్న సూర్య ఫాదర్!



కోలీవుడ్ ఇండస్ట్రీలోని క్రేజీ జోడీల్లో సూర్య, జ్యోతిక జంట ఒకరు. సినిమా కార్యక్రమాల్లో అయినా,వ్యక్తిగత వేడుకల్లో అయినా వీరిద్దరు ఎప్పుడూ జంటగానే కనిపించడం ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటోంది. చూడముచ్చటైన జంటగా ప్రముఖలతో పాటు సినీ వర్గాలు, అభిమానులు అభివర్ణిస్తుంటారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ క్రేజీ జోడీ ఒకరి కోసమే ఒకరు అన్నట్టుగా వ్యవహరిస్తూ గత కొన్నేళ్లుగా తమ వైవాహిక జీవితాన్ని సాగిస్తున్నారు. జ్యోతిక విష్‌ని గమనించిన సూర్య తను నటిస్తుండగా, జ్యోతికి నటకు దూరం కావడం ఏంటని తనని కూడా నటించడం స్టార్ట్ చేయించాడు. ఇదే సూర్య ఫ్యామిలీలో తీవ్ర ప్రకంపనలకు దారి తీసిందని, దాని కారణంగానే ఇద్దరూ ఫ్యామిలీని ముంబయికి షిఫ్ట్ చేశారని, ప్రస్తుతం సూర్య, జ్యోతిక పిల్లలతో కలిసి అక్కడే ఉంటున్నారని, ప్రత్యేకంగా ఓ ఇల్లు తీసుకున్నారని ఆ మధ్య ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. సూర్య ఫ్యామిలీలో వివాదం గురించి పక్కన పెడితే గత కొంత కాలంగా సూర్య, జ్యోతిక మాత్రం ముంబయిలో ఉంటున్నారు. అక్కడే సకల సౌకర్యాలు గల ఓ భవంతిని కొని అందులోనే ఉంటున్నారు. కానీ ఏ రోజు కూడా ఫ్యామిలీలో తలెత్తిన మనస్పర్థలు, వివాదాల గురించి సూర్య, జ్యోతిక బయటపెట్టలేదు. తాజాగా సూర్య ఫాదర్ శివకుమార్ చేసిన కామెంట్స్ ఇందుకు ఆజ్యం పోస్తున్నాయి. తాజాగా ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ సూర్య, జ్యోతికల లవ్ మ్యారేజ్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తాను మొదట వీరి ప్రేమను అంగీకరించలేదన్నారు. కానీ సూర్య పట్టుపట్టడంతో అంగీకరించానని తెలిపారు. –సూర్య ముందు తన ప్రేమ గురించి చెప్పగానే కుదరదన్నాను. జ్యోతికతో మాత్రమే జీవితాన్ని పంచుకుంటానని తను మొండి అలా అన్న వెంటనే నా కెరీర్‌లో నేను నటించిన 150 ప్రేమకథలు నాకు గుర్తొచ్చాయి. దీంతో అంగీకరించాను– అన్నారు శివకుమార్. అయితే సూర్య మొదట్లో బిడియంగా ఉండేవాడని, జ్యోతికి తన జీవితంలోకి వచ్చాక చాలా మార్పులు వచ్చాయని, ఒకప్పుడు మౌనంగా ఏమీ మాట్లాడని కుర్రాడేనా ఇప్పుడు ఇద్దరు పిల్లలని చూసుకుంటున్నాడు అనిపిస్తోందని చెప్పారు.

అయితే సూర్య, జ్యోతికల ప్రేమ వివాహం ముందు నుంచి శివ కుమార్‌కు ఇష్టం లేదని తమిళ నాట ప్రచారం జరుగుతూ వచ్చింది. ఆ తరువాత జ్యోతిక సినిమాల్లో మళ్లీ నటించడం కూడా ఆయనకు పెద్దగా ఇష్టం లేదని, ఆ కారణం వల్లే సూర్య తన ఫ్యామిలీకి దూరంగా ముంబయిలో జ్యోతిక, పిల్లలతో కలిసి ఉంటున్నాడని వార్తలు షికారు చేశాయి. శివకుమార్ తాజా స్టేట్మెంట్‌తో గతంలో వచ్చినవి రూమర్‌లు కాదని, అందులో నిజం ఉందని తేలడం గమనార్హం. ప్రస్తుతం సూర్య తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న మూవీతో పాటు ఆర్.జె. బాలాజీ అత్యంత భారీ స్థాయిలో రూపొందించిన కరుప్పులో నటిస్తున్నాడు. ఇవి రెండూ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# తాత్కాలిక ఏనుగుల సంరక్షణ కేంద్రం పనులు వేగవంతం కావాలి

## - జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశం





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని పార్వతీపురం రేంజ్, గుచ్చిమి రిజర్వ్ ఫారెస్ట్‌లో సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "తాత్కాలిక ఏనుగుల సంరక్షణ కేంద్రం" పనులను జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏనుగులు జనవాసాల్లోకి రాకుండా నిరోధించేందుకు అత్యాధునికమైన ఏనుగు నిరోధక కందకాలు, సోలార్ హ్యాంగింగ్ ఫెన్సింగ్, పట్టుబడిన ఏనుగుల కోసం ప్రత్యేకంగా ఎలిఫెంట్ షెడ్లు, క్రాళ్లు, వాటర్ టబ్‌లు, స్నానపు కొలనుల నిర్మాణ పనులను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. గుచ్చిమి బీట్‌లోని కంపార్ట్‌మెంట్ నంబర్ 195 మరియు 196 పరిధిలో సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో దీన్ని నిర్మిస్తున్నట్లు డీఎఫ్ఓ కలెక్టరుకు వివరించారు. మావటిల కోసం ప్రత్యేక క్వార్టర్లు, కిచెన్ షెడ్ మరియు ఏనుగుల ఆరోగ్య సంరక్షణ కోసం అత్యాధునిక వెటర్నరీ కేర్ సెంటర్ (వైద్య కేంద్రం) ఇక్కడ అందుబాటులోకి రానుందన్నారు. అటవీ ప్రాంతం లోపలికి సులభంగా చేరుకోవడానికి పక్కా అప్రోచ్ రోడ్లను సిద్ధం చేస్తున్నట్లు ఆమె వివరించారు. తనిఖీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఒడిశా సరిహద్దుల నుండి వస్తున్న ఏనుగుల వల్ల జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో మానవ-వన్యప్రాణి సంఘర్షణల వల్ల 14 మంది ప్రాణాలు కోల్పోవడం, 9 ఏనుగులు మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, సమస్య కలిగించే ఏనుగులను తాత్కాలికంగా ఇక్కడ ఉంచి, ఆపై సురక్షిత ప్రాంతాలకు తరలించడం సాధ్యమవుతుందని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా అటవీ శాఖ అధికారి జి.ఏ.పి.ప్రసూన, అటవీ క్షేత్ర అధికారులు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17న డీ-వార్మింగ్ డే విజయవంతం కావాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పిలుపు




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఫిబ్రవరి 17వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ మేరకు ప్రచార బ్యానరును ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పిల్లల్లో నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడే ప్రమాదం ఉందని, కావున అందరికీ విధిగా వేయించాలన్నారు. 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను వేయించాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ మాత్రల పంపిణీ పకడ్బందీగా జరగాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య, విద్యా, అంగన్‌వాడీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డీ-వార్మింగ్ కార్యక్రమంలో పాల్గొనే అధికారులతో పాటు జిల్లా అధికారులు మరియు సిబ్బంది కూడా తప్పనిసరిగా మాత్రలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా ఇంటర్మీడీయట్ విద్యా శాఖాధికారి వై.నాగేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ ది ఆత్మహత్యే! : ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు









**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం పట్టణంలోని శ్రీ భవిష్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బొత్స రాజేష్ (16)ది ఆత్మహత్యేనని గజపతినగరం సబ్ ఇన్స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు ఈ కేసుకు సంబంధించి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థి రాజేష్‌ది మెరకముడిదాం మండలంలోని ఊటపల్లి గ్రామం. మృతుడు రాజేష్ ఉదయం కాలేజీకి వెళ్లి సాయంత్రం వరకు కళాశాలలోనే బోధనా తరగతుల్లో ఉన్నాడు. సాయంత్రం 6 గంటల సమయంలో పునరుత్తేజం కావడానికి స్థానిక ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ పైన గల తన రూమ్‌కి వచ్చాడు. అనంతరం మళ్లీ కళాశాలలో నిర్వహించే స్టడీ అవర్స్‌కు వెళ్లేందుకు సహచర విద్యార్థులు బయలుదేరి వెళుతుండగా, తనకు నీరసంగా ఉందని, రూములోనే ఉండి విశ్రాంతి తీసుకుంటానని తన స్నేహితులకు రాజేష్ చెప్పాడు. దీంతో విద్యార్థులు స్టడీ అవర్‌కి వెళ్లారు. అనంతరం స్టడీ అవర్ ముగించుకుని రూమ్‌కి రాత్రి 9:45 నిమిషాల ప్రాంతంలో స్నేహితులు రూమ్‌కి రాగా, రూమ్ లోపల గడియ వేసి ఉంది. తలుపు ఎంత కొట్టినా రాజేష్ తలుపులు తెరవకపోవడంతో, ఆ తలుపుకు వున్న చిన్న రంధ్రం ద్వారా లోపలికి చూడగా, లోపల రాజేష్ వేలాడుతూ ఉండడాన్ని గమనించారు. వెంటనే స్నేహితులందరూ కలిసి తలుపులు విరగ్గొట్టి లోపలికి వెళ్లి చూసేసరికి, రాజేష్ రూమ్‌లో ఉన్న సిస్టం కేబుల్ వైర్‌తో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేలాడుతూ ఉన్నాడు. వెంటనే రాజేష్‌ను గజపతినగరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి స్నేహితులు తీసుకు వెళ్లగా అప్పటికే రాజేష్ చనిపోయి ఉన్నాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడు రాజేష్ తండ్రి బొత్స లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు. రాజేష్ మృతిపై తమకు ఎటువంటి అనుమానాలు లేవని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఫిర్యాదులో వెల్లడించినట్లు ఎస్.ఐ తెలిపారు. రాజేష్ మృతదేహానికి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా జరిగినట్లు ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. రాజేష్ మృతికి గల సరియైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు అన్నారు.

# పిల్లల్లో పోషకాహార లోపం అధిగమించేందుకు సమష్టి కృషి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పిల్లల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు వైద్య, ఐసిడిఎస్ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఇందుకు సంబంధించి కమ్యూనిటీ బేస్డ్ మేనేజ్మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్ పై వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించారు. టాటా ట్రస్ట్, విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ నుంచి డా.కెఎస్. సుబ్రహ్మణ్యం, డా.గీతాశ్రీ, డా.వీరలు జహీూవీ పై పవర్ ప్రజంటేషన్ ద్వారా ఓరియెంటేషన్ శిక్షణ అందించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ పోషకార లోపం గల పిల్లలను సత్వరమే గుర్తించాలని వారి ఆరోగ్య స్థితిని విశ్లేషించి అనారోగ్య సమస్యలు లేనట్లయితే కమ్యూనిటీ స్థాయిలోనే నిర్దేశించిన మార్గదర్శకాలు అమలు చేస్తూ పిల్లల్లో పోషకాహార లోపం అధిగమించేందుకు తగు సేవలందించాలన్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు కూడా గుర్తిస్తే ఎన్ఆర్సిలో చేర్చాలన్నారు. వైద్య, ఐసిడిఎస్ శాఖల మధ్య సమన్వయం బలపడినప్పుడే పిల్లలో పోషక లోపాన్ని సమర్ధవంతంగా అధిగమించవచ్చని, క్షేత్ర స్థాయిలో సమష్టిగా పని చేసి జహీూవీ ఫలితాలు మెరుగుకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే పి.డి కనదుర్గ ఆధ్వర్యంలో గత రెండు రోజులు సిడిపిఓ, సూపర్వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లుకు సిఎంఏఎంపై శిక్షణ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై.విజయమోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.పద్మావతి, ఆర్.బి.ఎస్.కె పిఓ డా.టి.జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, డా.సూర్య కౌశిక్, ఐసిడిఎస్ డిపిఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భద్రాద్రిలో లక్ష్మీనృసింహ యజ్ఞ రాజం

**- 9 లక్షల గోమయ సమిధలతో లక్ష్మీ నారసింహ యజ్ఞరాజం - దేశ చరిత్ర లోనే కనీవినీ ఎరుగని రీతిలో మహా యజ్ఞం - జీవితంలో ఒక్కసారి దర్శించినా జన్మధన్యమే - ప్రతినిత్యం జనసంద్రంగా కల్పవృక్ష నారసింహుని సన్నిధి - ఫిబ్రవరి 14 నుండి 5రోజులు పాటు సాగే ఈ మహా యజ్ఞరాజానికి ప్రముఖులు రాక - భద్రగిరి పులకించిపోయేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి - రాఘవ సింహుని దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం**





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో లోక కళ్యాణార్థం నృసింహ ఉపాసకులు డా.కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో యావత్ భారత దేశ చరిత్రలోనే మునుపెన్నడు జరగని విధంగా 9 లక్షల గోమయ పిడకలతో కల్పవృక్ష లక్ష్మీ నారసింహ యజ్ఞరాజం జరగనున్నదని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. ఫిబ్రవరి 14 నుండి 18 వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో 18 మంది రుత్విక బృందంతో సాగే ఈ మహా యజ్ఞరాజానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు రానున్నారని ఇప్పటికే యాగానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్ని వేల మంది భక్తులు వచ్చినా దర్శనంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసే విధంగా ప్రత్యేక వాలంటీర్ బృందాలను నియమించామని అన్నారు. నిజంగా ఒక్కోరోజు ఒక్కో విశిష్టత కలిగిన హోమాలు జరగనున్నాయని 14వ తారీకు నాడు ఉదయం గోపూజ, కల్పవృక్ష నారసింహ స్వామి వారికి నవ కళాశాలతో తిరుమంజనం, రక్షాబంధనం, నృసింహ యాగ కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, విద్యాహయగ్రీవ హోమం, భూవరాహ హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. అలానే 15వ తారీకు ఆదివారం మహా రుద్ర మృత్యుంజయ హోమం, శ్రీలక్ష్మీనృసింహ మూల మంత్రహోమం, మంత్రరాజ హోమం జరుగుతుంది. 16వ తారీకు ఉద్యోగప్రాప్తి కోసం శ్రీసుదర్శన ఉద్యోగ ప్రాప్తి హోమం సకల విద్యా విజయహోమం నిర్వహించి ఉద్యోగప్రాప్తికై రక్ష కట్టడం జరుగుతుంది. 17వ తారీకు మంగళవారం మాఘ అమావాస్య సందర్భంగా అరుణహోమం, సూర్యనారాయణ హోమం, ఆయుష్య హోమంతో పాటు సంతానప్రాప్తికై వైనతేయ హోమం చేసి గరుడ ప్రసాదం అందిస్తామని అన్నారు అలానే 18 వ తారీకు మహానృసింహ మంత్రరాజ హోమం మహాపూర్ణాహుతి ఉంటుందని సాయంత్రం కల్పవృక్ష లక్ష్మీనారసింహ స్వామి వారి తిరు కళ్యాణమహోత్సవం తదనంతరం కళ్యాణప్రాప్తి కై కళ్యాణ కంకణం స్వామివారి ప్రసాదంగా జీలకర్ర బెల్లం ఇస్తామని అన్నారు. 5 రోజుల కాలం పాటు సాగే ఈ మహా యజ్ఞంలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి తరించాలని కోరారు.

# ఫిబ్రవరి 28 లోపు పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి : జిల్లా ట్రజరీ అధికారి వి.నాగ మహేష్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు (సర్వీస్ మరియు కుటుంబ పెన్షన్ దారులు) తమ పెన్షన్ నిరంతరాయంగా పొందేందుకు, నిర్ణీత గడువులోగా లైఫ్ సర్టిఫికేట్ (జీవన ప్రమాణ పత్రం) సమర్పించాలని విజయనగరం జిల్లా ఖజానా అధికారి వి.నాగమహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేదీ ప్రకారం పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్‌ను జనవరి 1, 2026 నుండి ఫిబ్రవరి 28, 2026 మధ్యలో మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా ఇంట్లోనే ఉండి డిజిటల్‌గా సమర్పించవచ్చునన్నారు. సమీపంలోని ఉప ఖజానా కార్యాలయాలు లేదా జిల్లా ఖజానా కార్యాలయంలో స్వయంగా హాజరై సమర్పించవచ్చునన్నారు. లైఫ్ సర్టిఫికెట్టులపై జిల్లా గణాంకాలు గురించి ఆయన వివరిస్తూ విజయనగరం జిల్లాకు సంబంధించి మొత్తం 14,852 మంది పెన్షనర్లకు గాను, ఇప్పటివరకు 12,382 మంది తమ వివరాలను నమోదు చేసుకున్నారన్నారు. బకాయి ఉన్నవారు ఇంకా 2,470 మంది పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి ఉందని తెలిపారు. పెన్షన్ దారుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని ఉప ఖజానా కార్యాలయాల్లో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇంకా సర్టిఫికేట్ సమర్పించని వారు ఫిబ్రవరి 28, 2026 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెన్షన్ చెల్లింపుల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని జిల్లా ఖజానా అధికారి స్పష్టం చేశారు.

# ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సబ్ డివిజన్ పరిధిలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో జరగబోయే ఆధార్ శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర కోరారు. స్థానిక పోస్టల్ కార్యాలయంలో శుక్రవారం ఉపేంద్ర మాట్లాడుతూ "సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ఆధార్ శిబిరాల వివరాలను ఆయన వెల్లడించారు. 14వ తేదీన గజపతినగరం మండలంలోని కొనిశ గ్రామంలో, 16,17 తేదీలలో మెంటాడ మండలంలోని పోస్ట్ ఆఫీసు వద్ద, 18వ తేదీన మెంటాడ మండలంలోని ఆంద్ర గ్రామంలో, 21వ తేదీన పాతబగ్గాం గ్రామంలో ఆధార్ శిబిరా లను నిర్వహిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ ఉపేంద్ర చెప్పారు. ఈ శిబిరాలలో ఆధార్ సంబంధిత అన్ని రకాల సేవలను అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కోరారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఎక్కడా కాపీయింగ్ జరగకుండా చూడాలని, అన్ని జీరాక్స్ కేంద్రాలను మూసివేయా లని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ పరీక్షా కేంద్రం లోనికి అనుమతించరాదని స్పష్టం చేసారు. పరీక్షకు వెళ్ళడానికి, పరీక్ష తర్వాత ఇళ్లకు చేరడానికి అవసరమగు బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటర్, 10వ తరగతి పరీక్షలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లా డుతూ పరీక్షల నిర్వహణపై జిల్లా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 23 నుండి మార్చి నెల 23 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 66 కేంద్రాల్లో జరుగుతాయని, మొదటి సంవత్సరం 19,759 మంది,



ద్వితీయ సంవత్సరం 19,278 మంది విద్యార్థులు పరీక్ష రాయ నున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షలకు 119 కేంద్రాల్లో 22,961 మంది హాజరు కానున్నారని తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీటింగ్ ఏర్పాట్లు, టేబుళ్లు, కుర్చీలు, తాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యం, మెడికల్ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జె.సి.సేదు మాధవన్, ఆర్.ఐ.ఓ ఎస్.తవిటి నాయుడు, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. ఈరోజు ఉదయం గుర జాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్త అగ్రహారంలో గీతాంజలి విద్యాసంస్థల ప్రాంగణంలో వేడుకలు నిర్వహిస్తున్నామని కార్యక్ర మంలో భాగంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థినులు దేశభక్తిని ప్రబోధించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన గావిస్తారని, ప్రముఖ రంగస్థల కళాకారుడు మండా రమేష్‌చే దుర్యోధన ఏకపాత్రాభినయం ఉంటుందని అన్నారు. వివిధ పాఠశాలల నుంచి కళాశాలల నుంచి విద్యార్థులు తెలుగు భాష విశిష్టత అనే అంశంపై వక్తృత్వ పోటీల్లో పాల్గొంటారని, పలు నృత్య ప్రదర్శనలతో పాటు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ గాయకులు ఉమామహే శ్వరి, కూర్మారావు, సూర్య ప్రకాష్‌లచే సినీ సంగీత విభావరి కూడా ఏర్పాటు చేశామని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత పి రాజేశ్వరరావుచే చిత్రకళా ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉత్తరాంధ్ర విభాగం మహిళా శాఖ అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, గీతాంజలి పాఠశాల కరస్పాం డెంట్ ఏ శ్రీనివాసరావు, సమైక్య భారతి కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు, ఏపీ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ కార్యదర్శి ముళ్ళపూడి సుభద్రాదేవి, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ, గురజాడ ముని మనవడు వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల నిరసన కార్యక్రమం

**గజపతినగరం (విజయనగరం), (రాజధాని వార్తలు):** తపాలా ఉద్యోగులపై పని ఒత్తిడి, టార్గెట్ల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. విజయ నగరం హెడ్ పోస్ట్ ఆఫీసు వద్ద డివిజన్ పరిధిలోని తపాలా ఉద్యోగులు పలు డిమాండ్‌లతో కూడిన మెమొరాండంను సూపరింటెండెంట్ చేతికి అందజేయడం జరిగింది. దీనిని పి యం జీ, విశాఖపట్నం యొక్క దృష్టిలో పెట్టమని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డివిజన్ పోస్టల్ యూనియన్ సెక్రటరీ టి.ఉపేంద్ర, నాయకులు శ్రీనివాసరావు, ఈశ్వరరావు, రుద్ర ప్రతాప్, పెంట పాపయ్య, సభ్యులు పాల్గొన్నారు.




# మక్కువ మండలంలో 19వ విడత సామాజిక తనిఖీ




**మక్కువ, (రాజధాని వార్తలు):** మండలంలో 2024-2025 సంవత్సరానికి గాను జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు జరిగినది. 2024-2025 జరిగిన 2329 పనులకు గాను వేతనం మరియు మెటీరియల్ రూపంలో జరిగిన ఖర్చులు 31, 33, 49, 920 లకు గాను జరిగిన ప్రజావేదికలో తప్పుడు మాస్టర్లు దిద్దుబాటుకు గాను రికవరీ నిమిత్తం 2,13,177 లు వసూలు చేయడం జరిగింది. పంచాయితీ డిపార్ట్మెంట్ నుండి 84,133 రూపాయలు రికవరీతో పాటు తూరుమామిడి ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఫైన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మగ్రిపారమ్మ, జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు డ్వామా పిడి కే రామచంద్రరావు ఏపీ డి శ్రీహరి ఎస్ టి ఎమ్ వై గౌరీ శంకర్రావు ఎంపీడీవో ఎం అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల పని దినాలు పెరగాలి

## - వాట్సాప్ సేవలపై అవగాహన పెంచాలి - మహాశివరాత్రి సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు గావించాలి : కలక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉపాధి వేతనదారులకు 100 రోజుల పనిదినాలు ప్రతి కుటుంబానికి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. 100 రోజుల పని కల్పనతో పాటు వేతనాలు కూడా అధికంగా అందేలా చూడాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో ఉపాధి పనులు, ఓ.డి.ఎఫ్, వాట్సాప్ సేవలు, మహాశివరాత్రి ఏర్పాట్ల పై టిసి ద్వారా సమీక్షించారు. మార్చి లోపల ఉపాధి లక్ష్యాలను చేరుకోవాలని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఓ.డి.ఎఫ్, ఓ.డి.ఎఫ్ ప్లస్ పనులను వేగవంతం చేయాలన్నారు. వాట్సాప్ సేవలు పెరగాలని, ఈ సర్వీసెస్‌పై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా తహశీల్దార్లు ముందుగా అవగాహన చేసుకొని, రెవిన్యూ సేవలను వాట్సాప్ ద్వారా అందించడానికి కృషి చేయా లని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో 10 దేవాలయాల వరకు ఎక్కువగా భక్తులు దర్శనాలకు వచ్చే అవకాశం ఉందని, ఆ దేవాలయాల్లో ఏర్పాట్లను పక్కాగా చేయా లని అన్నారు. తహశీల్దార్లు, పోలీస్, దేవాదాయ శాఖ వారు



అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈటి.సిలో సి.పి.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ మల్లిఖార్జునరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ కవిత, డ్వామా పి.డి శారదా దేవి, డి.ఎల్.డి.ఓలు, ఎం.పి.డి.ఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# తగలబడిన బ్యారెన్లకు నష్టపరిహారం ఇవ్వాలి



**కందుకూరు, (రాజధాని వార్తలు):** ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలో గల ఓలేటివారి పాలెం మండలం పరిధిలోని చుండి మరియు అయ్యవారిపల్లి గ్రామాల్లో పొగాకు బార్నీలు తగలబడిన ఘటనలను తెలుసు కునేందుకు నేతి మహే శ్వరరావు శుక్రవారం పర్యటించారు. చుండి గ్రామంలో ఇరపని మాధ రావు, ఇరపని వరమ్మ, కల్లగుంట నాగమ్మ తదితర రైతులకు చెందిన రెండు పొగాకు బార్నీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. బార్నీలకు ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ, అది కేవలం నిర్మాణ పునరు ద్ధరణకు మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే తగలబడిన కారణంగా తీయలేకపోయిన పచ్చాకు వల్ల వచ్చిన నష్టం ఎక్కు వగా ఉంది. ఒక్కో బార్నీ పునర్నిర్మాణ ఖర్చు సుమారు రూ.3 లక్షలు రెండు బార్నీలకు కలిపి నిర్మాణ వ్యయం రూ.6 లక్షలు సుమారు 45 క్వింటాళ్ల పొగాకు నష్టం కనీస ధర రూ. 20,000గా తీసుకున్నా పొగాకు నష్టం విలువ రూ.9 లక్షలు ఉంటుందని ఆయన అన్నారు. మొత్తంగా చుండి గ్రామంలో రెండు బార్నీలకు కలిపి సుమారు రూ.15 లక్షల నష్టం జరిగినట్లు అంచనా. అయ్యవారిపల్లిలో ఆవుల నరేష్ అనే యువ రైతు బార్నీ తగలబడినప్పటికీ, సకాలంలో చర్యలు తీసుకోవడం వల్ల నష్టం కొంత మేర తగ్గిన పునర్నిర్మాణం, పొగాకు నష్టం కలిపి సుమారు రూ.5 లక్షల వరకు నష్టం జరిగినట్లు తెలిసింది. వలసల నేపథ్యంలో రైతులకు ప్రోత్సాహం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కందుకూరు ప్రాంతం తీవ్ర వలసలతో సతమత మవుతోంది. యువత వ్యవసాయానికి రాని పరిస్థితి అలాగే చాలా మంది రైతులు జామాయిల్ వేసుకుని ఇతర రాష్ట్రాల కు ఉపాధి కోసం వెళ్తున్నారు. గత ఏడాది పొగాకులో నష్టపో యినా ఈ ఏడాది ధైర్యంగా పంట వేసిన రెండు గ్రామాల్లో ఉన్న యువ రైతులే ఈ నష్టాన్ని ఎదుర్కొన్నారు. గ్రామాల్లో రైతులు నిలదొక్కుకుంటేనే గ్రామీణ ఉపాధి కాపాడబడుతుంది. అలాంటి యువ రైతులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత. ఈ విష యాన్ని ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌లతో పాటు ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే పరిహారం మినహా యించి మిగిలిన నష్టాన్ని ప్రభుత్వం భరించేలా చర్యలు ముఖ్యంగా రెవెన్యూ అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసే తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా నష్టపోయిన మన తోటి రైతులకు న్యాయం చేయాలని, ప్రజలం దరూ తమ వంతు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలుస్తాం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పంచాయితీ, కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు బహుమానంగా అందజేస్తామని టిడిపి నెల్లూరు రూరల్ నియోజకవర్గం టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలి పారు. శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో 33 వ డివిజన్ కు చెందిన పాకం రమేష్ మరియు వారి మిత్రబృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమిని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామ న్నారు. రాష్ట్రం మొత్తం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మరికొందరు కూడా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. కూటమి ప్రభు త్వంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. మరింత అభివృద్ధి



కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల, క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచల నాయుడు, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, 35వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బర్నా బాస్ టిడిపి నాయకులు బెజవాడ మేఘనాథ్ సింగ్, మోక్షి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజ్, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# జీవీఎంసీ పరిధిలో అనధికార లేఔట్లను క్షుణ్ణంగా పరిశీలించండి

## - ఎల్ఆర్ఎస్ అనుమతుల మంజూరుకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో అసంపూర్ణంగా ఉన్న అనధికార లేఔట్‌లలో ఎల్ఆర్ఎస్ అనుమతుల మంజూరుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, నగరంలో గల అటువంటి అనధికారిక లేఔట్లను క్షుణంగా పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. గురువారం ఆయన మధురవాడ జోన్ కొమ్మాది విలేజిలో ఎ బి కె రియల్ ఎస్టేట్ సంస్థ వేసిన అనధికారిక లే అవుట్ ను జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ కే.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శబ్నం శాస్త్రితో కలిసి పరిశీలించారు. మధురవాడ జోన్, కొమ్మాది విలేజ్‌లో సర్వేనెంబర్ 36,37 పార్ట్, 65,66,67,68,69 పార్ట్,72,73 పార్ట్,88,89,90,91పార్ట్ సర్వే నంబర్ల లో 14.4 ఎకరాలలో 163 ప్లాట్లతో ఎ బి కె రియల్ ఎస్టేట్ సంస్థ వేసిన లేఔట్‌లో ఎల్ఆర్ఎస్ మంజూరు కొరకు దరఖాస్తు చేసిన స్థల యజమానుల ప్లాట్లను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో సంబంధిత అనధికారిక లేఔట్ లో అంతర్గత రోడ్లు మిగిలిన రహదారులకు అనుసంధాన పరచనందున అసంపూర్ణంగా లేఔట్ ఉందని గమనించిన కమిషనర్ సంబంధిత లేఔట్ యజమానితో ఫోన్లో మాట్లాడుతూ అందుకు గల కారణాలపై ఆరా తీశారు. ఆ లేఔట్‌లో కొనుగోలు చేసిన స్థల యజమానులు ఎల్ఆర్ఎస్ పథకం మంజూరు కొరకు 83 మంది స్వయంగా దరఖాస్తు చేసుకున్నారని, అందులో 75 స్థలాల ఎల్ఆర్ఎస్ అనుమతుల మంజూరుకు సంబంధించి పరిశీలనకు రావడం జరిగిందని, స్థల యజమానులు సౌకర్యార్థం లేఔట్‌లో రోడ్లు అనుసంధాన పరచనందున రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ మంజూరుకు స్థల యజమానులు ఇబ్బందులకు గురవుతున్నారని, అనుమతుల మంజూరుకు అడ్డంకులు ఏర్పడుతున్నాయన్నారు. వెంటనే లేఔట్‌లో గల రోడ్లను ప్రధాన రోడ్లకు అనుసంధానం చేసే ప్రక్రియ జరిపి అభివృద్ధి పరచాలని, అలా కాని ఎడల చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని కమిషనర్ రియల్ ఎస్టేట్ యజమానికి హెచ్చరించారు. విశాఖ నగరంలో ఉన్న అనధికార లేఔట్లను క్షుణ్ణంగా పరిశీలించే ప్రక్రియ చేపట్టి నివేదికను సిద్ధం చేయాలని, ఎల్ఆర్ఎస్ మంజూరుకు అనుమతులు కోరుతూ సమర్పించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని డిసిపి వెంకటేశ్వరరావుకు, ఫోన్ ద్వారా జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకర రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రలగడ్డలో స్వచ్ఛ రథ కార్యక్రమం

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, పాత్రలగడ్డ గ్రామంలో శుక్రవారం స్వచ్ఛ రథ కార్యక్రమం నిర్వహించారు. పాత్రలగడ్డ గ్రామంలో వీధుల గుండా ఇంటింటి స్వచ్ఛ రథ సిబ్బంది ప్రజల నుండి ప్లాస్టిక్ బాటిల్స్, పాడైన పాత ఎలక్ట్రానిక్, అట్ట పెట్టెలు, పనికిరాని పాత వస్తువులను సేకరించారు. వాటికి బదులుగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో స్వచ్ఛ రథ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇంట్లో పాడైన ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ రథ సిబ్బందికి అందజేస్తే, వాటికి బదులుగా అవసరమైన వస్తువులు పొందవచ్చని వివరించారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, ఎలక్ట్రా నిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో, రోడ్ల పక్కన పడేయడం వల్ల పర్యావరణానికి హానికరమని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో శుభ్రత పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి ఏసుబాబు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపారని అధికారులు పేర్కొన్నారు.

# భీమేశ్వరాలయంలో తెలంగాణా రిటైర్డ్ డీజీపి జితేంద్ర దంపతులు ప్రత్యేక పూజలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డీజీపీ జితేంద్ర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన డిజిపి దంపతులకు ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్‌ల ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘనంగా శ్రీస్వామివారి దర్శనం స్వాగతం పలికారు. అనంతరం వారు భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నంది మండపములో ఆలయ అర్చకులు, వేద పండితులుచే వేద ఆశీర్వచనం వారు అందుకున్నారు. అనంతరం ఆలయ అధికారి డిజిపి దంపతులకు స్వామి వారి తీర్థ ప్రసాదములు, స్వామివారి చిత్రపటం అందజేసారు. అలాగే నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు, హిందూ దార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు "బాల బహ్మానంద సరస్వతి" ఆలయంలో భక్తులకు "శివలీలా విలాసం - పంచామృత విశిష్టత" పై ప్రవచనం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో ఒక మున్సిపాలిటీని కైవశం చేసుకోవాలి

## - నాయకులు, కార్యకర్తలకు తుమ్మల బాబు పిలుపు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకునే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు పనిచేయాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. గురువారం సామర్లకోట పట్టణం జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మిడి శ్రీనివాస్ అధ్యక్షతన సామర్లకోట పట్టణం జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలోనే పెద్ద నియోజకవర్గంగా పేరు పొందిన పెద్దాపురం నియోజకవర్గం రెండు మున్సిపాలిటీల్లో ఒక మున్సిపాలిటీ జనసేన పార్టీ చైర్మన్ పదవిని అధిరోహించాలని, దానికి అనుగుణంగా వార్డు ఇన్చార్జులు, నాయకులు పనిచేసి కూటమి ప్రభుత్వానికి బహు మానంగా ఇవ్వాలని తుమ్మల బాబు పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ, స్థానిక సంస్థల



ఎన్నికల్లో సగభాగం ఎన్నికల్లో జనసేన పార్టీ సగభాగం ఎన్నికల్లో తెదేపా లు పోటీ చేసే విధంగా మనం ముందుకు వెళ్లి కూటమి ప్రభుత్వా నికి ఎటువంటి లోపం లేకుండా ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. దీనికి జనసైనికులు అంతా కష్టపడి కృషి చేయాలని తుమ్మల బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మన సమన్వయకర్త మంచెం సాయిబాబు, పిట్టా జానకి రామారావు, వార్డు ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan